కుక్క తెచ్చిన తంటా..

రెండు కుటుంబాల మధ్య గొడవ.. కేసులు

బంజారాహిల్స్, నవంబర్ 20 : పెంపుడు కుక్క విషయంలో రెండు కుటుంబాల మధ్య తలెత్తిన వివాదం చిలికి చిలికి గాలివానగా మారింది. ఇరు వర్గాలు పరస్పరం దాడులకు దిగడంతో కేసులు నమోదయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నం.12లోని ఎమ్మెల్యే కాలనీకి చెందిన చాంద్ షేక్ లైట్ అండ్ షాడో స్టూడియో పేరుతో వ్యాపారం చేస్తున్నాడు. అతడు ఒక విదేశీ కుక్క పిల్లను పెంచుకుంటున్నాడు. పక్క ఫ్లాట్‌లో నివసించే రుచిత అగర్వాల్ వద్దకు ఆ కుక్కపిల్ల తరచూ వెళ్తోంది. దీంతో అప్పుడప్పుడు ఊరు వెళ్లే సమయంలో చాంద్ షేక్ ఈ కుక్కను రుచిక అగర్వాల్‌కు అప్పగించేవాడు. ఈ నెల 12 నుంచి 15వ తేదీ వరకు చాంద్ షేక్ విదేశాలకు వెళ్లాడు. తన పెంపుడు కుక్కను చూసుకోవాలని కోరుతూ రుచిత అగర్వాల్‌కు అప్పగించి వెళ్లాడు. ఈ నెల 15న చాంద్ షేక్ తండ్రి షేక్ సుభానీ కుక్క పిల్లను పక్కింట్లో నుంచి తెచ్చుకున్నాడు. దీంతో రుచికా కోపం, కుక్కపై ఉన్న ప్రేమతో సుభానీతో గొడవకు దిగింది. ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. రుచికతో పాటు ఆమె సోదరుడు, ఆమె ఆఫీసులో పనిచేసే వికాస్, జేమ్స్ తదితరులు వచ్చి చాంద్ షేక్ స్టూడియోపై దాడి చేసి ఫర్నీచర్ ధ్వంసం చేశారు. అడ్డు వచ్చిన సుభానీపై దాడికి దిగారు. విదేశాల నుంచి వచ్చిన చాంద్ షేక్.. రుచికా అగర్వాల్, ఆమె బంధువులు వచ్చి తన స్టూడియో ధ్వంసం చేసి రూ.25 లక్షల మేరకు నష్టం కలిగించడంతో పాటు తన తండ్రిపై దాడి చేశారంటూ ఫిర్యాదు చేశాడు. బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. తనను సుభానీ తీవ్ర పదజాలంతో దూషించాడంటూ రుచిత అగర్వాల్ ఇచ్చిన ఫిర్యాదుతో మరో కేసు నమోదు చేశారు.

విదేశాల్లో ఉద్యోగాలంటూ మోసం

అల్లాపూర్, నవంబర్ 20: విదేశాల్లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి నిరుద్యోగులను మోసం చేశాడు. ఈ ఘటన కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో వెలుగు చూసింది. బాధితుల కథనం ప్రకారం.. కూకట్‌పల్లి జయనగర్‌కు చెందిన గంగరాజు ఐటీ కంపెనీలకు సంబంధించి ట్రైనింగ్ ఇవ్వడంతో పాటు విదేశాల్లో భారీ ప్యాకేజీలతో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ నిరుద్యోగులను నమ్మించి రూ.లక్షల్లో వసూలు చేశాడు. ఉద్యోగాలు ఇప్పించకపోవడంతో న్యాయం చేయలని కోరుతూ బాధితులు బుధవారం గంగరాజు ఇంటి వద్ద ఆందోళనకు దిగారు.

కీసర టోల్‌గేట్‌పై రోడ్డు ప్రమాదం..

కీసర, నవంబర్ 20: కీసర టోల్ ఎగ్జిట్ రింగ్ రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. కీసర ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య కథనం ప్రకారం.. రాంపల్లి గ్రామానికి చెందిన ఏలేంద్ర (35) ఎలక్ట్రికల్ స్కూటీపై రాంపల్లి నుంచి కీసర వైపు వస్తున్నాడు. అతివేగంగా వచ్చిన లారీ.. ముందు వెళ్తున్న స్కూటీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఏలేంద్ర కాళ్ల పైనుంచి లారీ టైర్లు వెళ్లడంతో కాళ్లు నుజ్జునుజ్జు అయ్యాయి. బాటసారులు గమనించి 108లో చికిత్స కోసం నగరంలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. డాక్టర్లు అతడిని పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. లారీ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని, లారీ డ్రైవర్ లక్ష్మణ్‌ను(27) పట్టుకున్నట్లు కీసర పోలీసులు తెలిపారు.

అరోర్ ఫార్మాస్యూటికల్ పరిశ్రమలో పేలిన రియాక్టర్

ఒక కార్మికుడి మృతి.. ముగ్గురికి తీవ్ర గాయాలు

మృతుడు అనిల్ (ఫైల్)

పరిశ్రమ ఆవరణలో ఆందోళన చేస్తున్న మృతుడి బంధువులు

దుండిగల్, నవంబర్ 20: జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని ఓ ఫార్మాస్యూటికల్ పరిశ్రమలో రియాక్టర్ పేలింది. ఈ ప్రమాదంలో ఓ కార్మికుడు మరణించగా.. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. బాధిత కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. జీడిమెట్ల పారిశ్రామిక వాడ ఫేజ్-4లోని అరోర్ ఫార్మాస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో సూరారం కాలనీకి చెందిన అనిల్(41), బలరాం, చింతల్‌కు చెందిన శ్రీనివాస్‌రెడ్డి క్యాజువల్ కార్మికులుగా, గోపీచంద్ కెమిస్టుగా పనిచేస్తున్నారు. బుధవారం ఉదయం రోజువారీ మాదిరిగానే తోటి కార్మికులతో కలిసి విధుల్లో చేరారు. అనిల్, శ్రీనివాస్‌రెడ్డి, బలరాం పరిశ్రమలోని బాయిలర్‌ను శుభ్రం చేస్తుండగా రియాక్టర్ పేలింది. ఈ ప్రమాదంలో అనిల్, బలరాం, శ్రీనివాస్‌రెడ్డితో పాటు అక్కడే ఉన్న కెమిస్ట్ గోపీచంద్ సైతం తీవ్రంగా గాయపడ్డాడు. పరిశ్రమ యాజమాన్యం వెంటనే క్షతగాత్రులను చికిత్స కోసం నగరంలోని యశోద ఆస్పత్రికి తరలించింది. పరీక్షించిన వైద్యులు అనిల్ అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మిగిలిన ముగ్గురు బలరాం, గోపీచంద్, శ్రీనివాసరెడ్డి పరిస్థితి విషమంగా ఉండటంతో వారు ఐసీయూలో చికిత్స పొందుతున్నట్లు తెలిసింది. కాగా, ఈ ప్రమాదంలో మృతి చెందిన అనిల్(41) ఏపీలోని కర్నూల్‌కు చెందిన వాసిగా గుర్తించారు. గత రెండేండ్లుగా భార్యా, ఇద్దరు కూతుళ్లతో కలిసి సూరారం కాలనీలో ఉంటూ.. అరోర్ ఫార్మాస్యూటికల్ పరిశ్రమలో క్యాజువల్ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఈ ప్రమాదం జరిగిన విషయాన్ని పరిశ్రమ యాజమాన్యం గుట్టుగా ఉంచింది. కుటుంబసభ్యులకు తెలియకుండానే క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించడంపై మృతుడి బంధువులు పరిశ్రమ ఆవరణలో ఆందోళన చేపట్టారు. పరిశ్రమ ప్రతినిధులతో వాగ్వాదానికి దిగారు. దీంతో పరిశ్రమ ఆవరణలో కొద్ది సేపు ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. బాధితుల కుటుంబసభ్యులతో పాటు పత్రికా ప్రతినిధులను సైతం పరిశ్రమయాజమాన్యం లోనికి అనుమతించలేదు. గేటు బయటే అడ్డుకోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని పలువురు ఆరోపించారు. గతంలో కూడా ఇలాంటి ప్రమాదాలు జరిగినట్లు స్థానికులు తెలిపారు. ఇదిలా ఉండగా.. ఈ ప్రమాదంపై బాధిత కుటుంబాల నుంచి గానీ, పరిశ్రమ యాజమాన్యం నుంచి గానీ ఎటువంటి ఫిర్యాదు అందలేదని ఇన్‌స్పెక్టర్ భరత్‌కుమార్ తెలిపారు.

జర్నలిస్టుపై దాడి చేసిన రియల్టర్, అతడి అనుచరులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు

దుండిగల్, నవంబర్ 20: విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులను బండ బూతులు తిడుతూ దాడికి పాల్పడిన ఘటనపై త్రిపుర ల్యాండ్‌మార్క్ నిర్మాణ సంస్థ యజమాని పసుపులేటి సుధాకర్‌పై దుండిగల్ పోలీసులు ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం... డీ.పోచంపల్లి సరిహద్దుల్లో నిర్మిస్తున్న ల్యాండ్‌మార్క్- 4,5 వెంచర్లలో ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతుందని దిశ పత్రికలో సోమ, మంగళవారాల్లో వరుస కథనాలు ప్రచురించారు. దీంతో మంగళవారం మండల రెవెన్యూ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు సంయుక్తంగా సైట్ పరిశీలనకు వచ్చారు. వారితో కలిసి దుండిగల్ మున్సిపాలిటీ దిశ రిపోర్టర్ ఆర్.మద్దయ్య, మరో ఇద్దరు రిపోర్టర్లు కూడా సైట్ వద్దకు వెళ్లారు. దీంతో ఆగ్రహించిన వెంచర్ యజమాని పసుపులేటి సుధాకర్.. తన అనుచర గణంతో కలిసి మద్దయ్యను బండబూతులు తిడుతూ దాడికి దిగారు. విషయం తెలిసిన వెంటనే పలువురు జర్నలిస్టులు, జర్నలిస్టు సంఘాల నేతలు దుండిగల్ పోలీస్‌స్టేషన్‌లో బాధితుడితో కలిసి ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు పసుపులేటి సుధాకర్‌తో పాటు మరో 10 మందిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీతోపాటు దాడికి సంబంధించిన కేసులను నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉద్యోగాల పేరిట నిరుద్యోగులకు టోకరా

ఈఎంఐ కార్డులు ఇప్పించి.. మోసం

వెంగళరావునగర్, నవంబర్ 20: ఉద్యోగాల పేరిట నిరుద్యోగులకు కుచ్చుటోపీ పెట్టి నిలువునా మోసగించాడు. బజాజ్ ఈఎంఐ కార్డులు ఇప్పించి తన వద్ద చేరిన వారి పేరిట ఎలక్ట్రానిక్ వస్తువులు కొనుగోలు చేసి వాయిదాలు చెల్లించకుండా టోకరా వేశాడు. మోసపోయిన నిరుద్యోగులు మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ఎల్లారెడ్డిగూడ వాసవీ ఎంపీఎం గ్రౌండ్ కాంప్లెక్స్‌లోని పదో అంతస్తులో ఎన్.వి.వి. రమేశ్ ఓ కార్యాలయాన్ని ఏర్పాటు చేశాడు. టెలికాలర్ ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ వివిధ మాధ్యమాల ద్వారా ప్రకటనలు ఇచ్చాడు. ఇది చూసిన వాసవీ, నవనీత, దివ్యశ్రీ, ఆకాంక్ష, నీరజ, రాజమోహన్, స్వప్న, నవ్య, లక్ష్మి, ప్రియ అనే యువతీ యువకులు ఆకర్షితులయ్యారు. ఉద్యోగాల్లో చేరితే యువతీ యువకులకు నెలకు రూ.15వేల జీతం ఇస్తానంటూ నమ్మబలికాడు. ఉద్యోగాల్లో చేరిన వారి పేర్లపై బజాజ్ ఈఎంఐ కార్డులు ఇప్పించాడు. వాటి ద్వారా ఏసీలు, ఐఫోన్‌లు, టీవీలు ఈఎంఐ పద్ధతిలో తీసుకున్నాడు. వాయిదాల్లో రెండు ఈఎంఐలు మాత్రమే చెల్లించి.. మిగతా వాయిదాలు కట్టకుండా ఆపేశాడు. ఉద్యోగాల్లో చేరిన వారికి 2 నెలల జీతాలు కూడా ఇవ్వలేదు. కార్యాలయం అద్దె చెల్లించకపోవడంతో భవన యజమాని ఆఫీసుకు తాళం వేశాడు. జీతాలు రాకపోవడమే కాకుండా అతడు కొనుగోలు చేసిన భారీ ఎలక్ట్రానిక్ పరికరాల వాయిదాలన్నీ తమ నెత్తిన పడ్డాయని, నిలువునా మోసగించిన రమేశ్‌పై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అబ్కారీ శాఖ డైరెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన చెవ్వూరు హరికిరణ్‌ను ఎక్సైజ్ సెంట్రల్ ఫోరం అధ్యక్షుడు జ్ఞానేశ్వర్, ఉపాధ్యక్షుడు సయ్యద్ కుర్బోద్దీన్, ప్రధాన కార్యదర్శి ఎన్.అనిల్‌రెడ్డి, కోశాధికారి క్రాంతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ జాన్ మోజెస్‌తో పాటు పలువురు ఉద్యోగులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో సన్మానించి పూల బుకేలు అందజేశారు.

- సిటీబ్యూరో, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ)

ఆర్థిక ఇబ్బందులతో మహిళ ఆత్మహత్య

బాలానగర్, నవంబర్ 20: ఆర్థిక ఇబ్బందులతో ఓ మహిళ ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ నర్సింహారాజు కథనం ప్రకారం.. శ్రీకాకులం జిల్లాకు చెందిన దేవి (30), ఉమాపతి బతుకు దెరువు కోసం నగరానికి వలసొచ్చి బాలానగర్ డివిజన్ వినాయక్‌నగర్‌లో ఉంటున్నారు. ఈ దంపతులకు ఇద్దరు పిల్లలున్నారు. ఉమాపతికి వచ్చిన జీతం సరిపోకపోవడంతో దేవి కూడా స్థానికంగా ఉన్న ఓ ఫ్యాన్ కంపెనీలో డ్యూటీకి వెళ్తున్నది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. దీంతో మనస్తాపానికి గురైన దేవి ఇంట్లోనే చున్నీతో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ మేరకు బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

బట్టల దుకాణంలో అగ్నిప్రమాదం

బండ్లగూడ, నవంబర్ 20: బట్టల దుకాణంలో చెలరేగిన మంటలతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటన అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని శివరాంపల్లిలో జరిగింది. శివరాంపల్లి గ్రామానికి చెందిన రవీందర్ తన ఇంట్లోనే బట్టలు దుకాణం నడుపుతున్నాడు. బుధవారం మధ్యాహ్నం బట్టల దుకాణంలో ఒక్కసారిగా భారీ ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. దీంతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న పోలీసులు, ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలు అదుపుచేశారు. విద్యుత్ షాట్ సర్క్యూట్ వల్లే ప్రమాదం జరిగి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

ఐదేండ్ల బాలుడిపై.. లైంగిక దాడికి యత్నం

అల్లాపూర్, నవంబర్ 20: ఐదేండ్ల బాలుడిపై ఓ యువకుడు లైంగిక దాడికి యత్నించాడు. ఈ ఘటన కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కొల్‌కత్త నుంచి ఉపాధి కోసం వలసొచ్చిన ఓ వ్యక్తి కూకట్‌పల్లి వివేకానందనగర్‌లో భవనం నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. అతడి ఐదేండ్ల కుమారుడు తాను పనిచేస్తున్న భవనం సమీపంలో ఆడుకుంటుండగా.. పండ్ల వ్యాపారం చేసుకునే ఓ యువకుడు ఆ బాలుడిని మచ్చిక చేసుకున్నాడు. ఈ క్రమంలో బుధవారం పండ్లు ఇస్తానని ఆశ చూపిన నిందితుడు బాలుడిపై లైంగిక దాడికి యత్నించాడు. బాలుడు కేకలు వేయడంతో అరుపులు విన్న స్థానికులు అప్రమత్తమై యువకుడిని పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు సమాచారం మిచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఘట్‌కేసర్‌లో రోడ్డు ప్రమాదం

ఒకరి మృతి, మరొకరికి గాయాలు

ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 20: ఘట్‌కేసర్ పీఎస్ పరిధిలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మరణించగా, మరో వ్యక్తికి గాయాలయ్యాయి. ఎస్ఐ శ్రీకాంత్ కథనం ప్రకారం.. హైదరాబాద్ –వరంగల్ జాతీయ రహదారి అవుషాపూర్ సమీపంలోని కేసీఆర్ పార్కు వద్ద బీబీనగర్ నుంచి ఉప్పల్ వైపు వెళ్తున్న లారీ టైర్ పగిలింది. డ్రైవర్ యాదయ్య (55) లారీని పక్కకు ఆపి, టైర్‌ను పరిశీలిస్తుండగా వెనుకాల నుంచి వేగంగా వచ్చిన ద్విచక్ర వాహనం యాదయ్యను ఢీ కొట్టింది. తీవ్రంగా గాయపడిన యాదయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. యాదాద్రి జిల్లాకు చెందిన ద్విచక్ర వాహనదారుడు శివరామకృష్ణకు కూడా గాయాలయ్యాయి. యాదయ్య మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించి, గాయపడిన శివరామకృష్ణను చికిత్స నిమిత్తం ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రేమ ఒకరితో.. నిశ్చితార్థం మరొకరితో..

ప్రియుడిపై ఫిర్యాదు చేసిన ప్రియురాలు
మధురానగర్ పీఎస్‌లో కేసు నమోదు

వెంగళరావునగర్, నవంబర్ 20: ఆ ప్రేమ జంట మూడేండ్లు కలిసి తిరిగారు. ఓయో రూమ్‌కు తీసుకెళ్లి తన కోరికల్ని తీర్చుకున్నాడు. ఎనిమిది నెలల పాటు సహజీవనం చేసిన ఆ ప్రియుడు ఆమెను వీడి.. మరో యువతితో పెండ్లికి నిశ్చితార్థం చేసుకోవడంతో మోసపోయిన ఆ ప్రియురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసుల కథనం ప్రకారం.. శ్రీనగర్‌కాలనీలోని బ్యూటీపార్లర్‌లో పనిచేసే యువతి (25)కి కూకట్‌పల్లికి చెందిన సివిల్ ఇంజినీర్ రావి రాజేశ్ (30) పరిచయమయ్యాడు. ప్రేమించానని.. పెండ్లి కూడా చేసుకుంటానని మాటివ్వడంతో పెండ్లికి ముందే అతడి కోరికను అంగీకరించింది. 2020లో పలుమార్లు ఓయో రూమ్‌కు తీసుకెళ్లి తన కోరికల్ని తీర్చుకున్నాడు. ఆ తర్వాత అమీర్‌పేట కుమ్మరబస్తీలో ఓ గదిని అద్దెకు తీసుకుని 8 నెలల పాటు సహజీవనం చేశాడు. అయితే, ఇటీవల కొద్ది నెలల నుంచి ఇంటికి రాకుండా కూకట్‌పల్లిలోని తన సోదరి వద్ద ఉంటున్నాడు. మరో యువతితో అతడు వివాహ నిశ్చితార్థం చేసుకున్నాడని బాధితురాలు తెలుసుకుంది. తాను మోసపోయినట్లు గ్రహించి, పోలీసులకు ఫిర్యాదు చేసింది. యువతి ఫిర్యాదు మేరకు మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పుట్టిన రోజు వేడుకలో ఘర్షణ.. కేసులు

వెంగళరావునగర్, నవంబర్ 20: ఓయో రూమ్‌లో యువకుల మధ్య జరిగిన ఘర్షణలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన ఎస్ఆర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి కథనం ప్రకారం.. ఎస్ఆర్ నగర్‌లోని బాపూనగర్‌లో ఉన్న ఓయో టౌన్ హౌస్ హోటల్‌లో బి.సాయి(24) రిసెప్షనిష్టు కం మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. సాయి పుట్టిన రోజు సందర్భంగా అతడి మిత్రుడైన జీవన్ అదే హోటల్ లో 201, 204 రూమ్‌లు బుక్ చేశాడు. రెండు గదుల్లో సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం తెల్లవారుజాము వరకు సాయితో పాటు వారి మిత్రులు సాయిపూజిత్, నరేశ్, అరుణ్ పార్టీ చేసుకున్నారు. మంగళవారం తెల్లవారుజామున బి.సాయి మిత్రులైన సిద్దార్థ్, లోకేశ్, అనిల్‌దాస్, ప్రేమ్ కూడా హోటల్‌కు వచ్చారు. తాము కూడా పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొంటామని చెప్పారు. అందుకు సాయి మిత్రులు నిరాకరించారు. దీంతో వీరి మధ్య ఘర్షణ తలెత్తింది. కోపంతో సిద్దార్థ్ అతడి మిత్రులైన లోకేశ్,అనిల్‌దాస్, ప్రేమ్ బీరు సీసాలు పగులగొట్టి దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో సాయి మిత్రులైన నరేశ్, సాయి పూజిత్‌కు తీవ్ర గాయాలయ్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు హత్యాయత్నం కేసు నమోదు చేసిన పోలీసులు.. నలుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

బహిరంగ ప్రకటన

[ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ (అప్లికేషన్ టు అడ్జుడికేటింగ్ అథారిటీ ఫర్ బ్యాంక్రప్టసీ ప్రాసెస్ ఫర్ పర్సనల్ గ్యారంటర్స్ టు కార్పొరేట్ డెటార్స్) రూల్స్, 2019 లోని రూల్ 9(1) క్రింద]

శ్రీ బీరెడ్డి నరసింహారెడ్డి యొక్క క్రెడిటార్స్‌కు గమనిక నిమిత్తం

(ఎలైట్ ఇన్‌ఫ్రాప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క పర్సనల్ గ్యారంటార్)

శ్రీ బీరెడ్డి నరసింహారెడ్డి, తండ్రి: శ్రీ లింగారెడ్డి, నివాసం: విల్లా నెం. 7, విల్లా గ్రీన్స్, గండిపేట్, హైదరాబాద్-500 075పై 19-11-2024న నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ దివాలా ప్రక్రియను ప్రారంభించాలని ఆదేశించినదని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

1. శ్రీ బీరెడ్డి నరసింహా రెడ్డి యొక్క క్రెడిటార్స్‌కు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా, ప్లాట్ నెం. 1, SLV భవన్, డి.నెం. 1-2-597/1, 2వ అంతస్తు, బర్కత్‌పురా, హైదరాబాద్-500 029 వద్ద బ్యాంక్రప్టసీ ట్రస్టీకు 28-11-2024న లేదా ఆలోగా రుజువుతో వారి క్లెయిమ్‌లను దాఖలు చేయవలెను.

2. క్రెడిటార్ల క్లెయిమ్‌ల దాఖలుకు చివరి తేది: 28-11-2024. క్రెడిటార్లు ఎలక్ట్రానిక్ లేదా స్వయంగా లేదా రిజిస్టర్డ్ పోస్ట్ లేదా స్పీడ్ పోస్ట్ లేదా కొరియర్ ద్వారా వారి క్లెయిమ్‌లను దాఖలు చేయవచ్చును.

బ్యాంక్రప్టసీ ట్రస్టీ యొక్క అదనపు వివరాలు:

గొల్ల రమాకాంతరావు, చిరునామా: పైన తెలిపిన విధంగా, ఇమెయిల్: gollarama@yahoo.com/ మొబైల్: 7032808974, రిజిస్ట్రేషన్ నెం. IBBI/IPA-003/IP-N00310/2020-2021/13364

తేది: 21-11-2024 సం/- గొల్ల రమాకాంతరావు

ప్రదేశం: హైదరాబాద్ **బ్యాంక్రప్టసీ ట్రస్టీ**

గమనిక: రుజువుతో తప్పుడు లేదా తప్పుదారి పట్టించే క్లెయిమ్‌లను దాఖలు చేసినచో, ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016 మరియు ఏదేని ఇతర వర్తించు చట్టాల నిబంధనలను అనుసరించి జరిమానాలు లేదా జైలు శిక్ష విధించబడును.

ఇండియన్ బ్యాంక్ / ఇండియన్ బ్యాంక్ / అలహాబాద్ / అలహాబాద్

శ్రీనగర్ కాలనీ శాఖ
127, తన్మయీ అపార్ట్‌మెంట్స్,
శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్-500 073.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీస్

మీ అభ్యర్థన మేరకు (దిగువ తెలిపిన రుణగ్రహీతలు/హామీదారులు) బ్యాంక్ పేరున సెక్యూరిటీ ఇంటరెస్ట్ కల్పిస్తూ వివిధ ఆస్తులపై ఆర్థిక సహాయం విధానం ద్వారా ఎప్పటికప్పుడు వివిధ రుణ సదుపాయాలను ఇండియన్ బ్యాంక్, శ్రీనగర్ కాలనీ శాఖ మంజూరు చేసింది. బ్యాంకు పేరున సెక్యూరిటీ ఇంటరెస్ట్ కల్పిస్తూ, టైటిల్ డీడ్స్‌ను డిపాజిట్ చేయడం ద్వారా మీచే తనఖాపెట్టబడిన ఆస్తి వివరాలు దిగువ వివరించబడినవి. బ్యాంకుకు బకాయిపడ్డ రుణమొత్తాన్ని తిరిగి చెల్లించుటలో మీరు విఫలం కావడం చేత దిగువ తెలిపిన రుణఖాతాలు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాచే జారీచేయబడిన మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడినవి. బ్యాంకుకు ఉన్న బ్యాంకుకు బకాయిపడ్డ రుణమొత్తాన్ని తిరిగి చెల్లించాలని కోరుతూ రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా మీకు పంపిన డిమాండ్ నోటీసులు అందజేయబడకుండా తిరిగి వచ్చినందున మేము పత్రికా ప్రచురణ ద్వారా ఈ నోటీస్ జారీ చేస్తున్నాము.

రుణగ్రహీత పేరు: 1) శ్రీమతి గాదె విజయలక్ష్మి, భర్త: శ్రీ జి.వెంకటేశ్వర రావు, ఫ్లాట్ నెం. 301, మూడవ అంతస్తు, ఇం.నెం. 2-22-19/1/31/16, భరణి అపార్ట్‌మెంట్స్, ప్లాట్ నెం. 31-బి, భాగ్యనగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-500 072. **2) శ్రీ జి.వెంకటేశ్వరరావు** (సహ-దరఖాస్తుదారు), ఫ్లాట్ నెం. 301, మూడవ అంతస్తు, ఇం.నెం. 2-22-19/1/31/16, భరణి అపార్ట్‌మెంట్స్, ప్లాట్ నెం. 31-బి, భాగ్యనగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-500 072. **NPA తేది: 08-11-2024**

బకాయి మొత్తం: 11-11-2024 నాటికి **రూ. 10,00,188.00 (పది లక్షల ఒక వంద ఎనభై ఎనిమిది రూపాయలు మాత్రమే) + వడ్డీ, చార్జీలు & వ్యయాలు.**

తనఖా పెట్టిన ఆస్తి: భాగ్యనగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్, కూకట్‌పల్లి, బాలానగర్ మండలం, రంగారెడ్డి జిల్లా వద్దగల సర్వే నెం.167లో కామన్ ఏరియాలు కలిపి, 525.00 చ.గజాలలో 21.00 చ.గజాలు లేదా 17.56 చ.మీటర్ల విస్తీర్ణపు భూమి దామాషా అవిభాజ్య వాటాతో, 763 చ.అ. బిల్టప్ ఏరియాతో ప్లాట్ నెం. 31-బిపై మున్సిపల్ డోర్ నెం. 2-22-1/31/16తో భరణి అపార్ట్‌మెంట్స్‌లో మూడవ అంతస్తులో నెం. 301 కలిగిన నివాస ఫ్లాట్ యావత్తు. **భూమి సరిహద్దులు: ఉత్తరం:** రోడ్, **దక్షిణం:** ప్లాట్ నెం. 23 మరియు 24, **తూర్పు:** ప్లాట్ నెం. 31-ఎ మరియు **పడమర:** ప్లాట్ నెం. 32. **ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం:** ఫ్లాట్ నెం. 302, **దక్షిణం:** ఖాళీ, **తూర్పు:** పారుగువారి హౌసర్ మరియు **పడమర:** ఖాళీ.

ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా SARFAESI చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద ఈ నోటీసు యొక్క నిబంధనలలో పైన వివరించబడిన విధంగా భవిష్యత్తు వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలతో మీచే బకాయిపడ్డ పైన వివరించబడిన మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో మీరు విఫలమైనచో SARFAESI చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్(4) క్రింద మరియు సదరు చట్టంలోని వర్తించు ఇతర నిబంధనల క్రింద వివరించబడిన ఏవేని లేదా అన్ని హక్కుల్ని బ్యాంకు వినియోగించుకుంటుంది. చట్టంలోని ఏవేని ఇతర నిబంధనల క్రింద అవసరమని భావించిన విధంగా అటువంటి ఇతర చర్యలను లేదా చట్టపరమైన ప్రొసీడింగ్స్ చేపట్టుటకు బ్యాంకుకు గల హక్కుకు ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఫుటుంది.

తేది: 11-11-2024. **చీఫ్ మేనేజర్/అధీకృత అధికారి,**

ప్రదేశం: హైదరాబాద్. **ఇండియన్ బ్యాంక్.**

TELANGANA STATE CO-OPERATIVE APEX BANK LTD.

(State Govt. Partnered Scheduled Bank); # 4-1-441, Troop bazar, Hyderabad-500 001,
BRCC, Bkg. Department. Ph.: 040-24685557, Fax: 040-24685610; www.tscab.org

233rd GOLD AUCTION NOTICE

Public auction of pledged gold ornaments pertaining to the Gold Loan defaulters under Normal